# GOVERNMENT DEGREE COLLEGE GAJWEL

## AIM OF NCC

- To develop character, comradeship, discipline, leadership, secular outlook, spirit of adventure and ideals of selfless service amongst the youth of the country
- To create a human resource of organized, trained and motivated youth
- To provide leadership in all walks of life and be always available for the service of the nation
- To provide suitable environment to motivate the youth to take up a career in the armed forces

## VISION

Empower volunteer youth to become potential leaders and responsible citizens of the country.

## MISSION

To develop leadership and character qualities, mould discipline and nurture social integration and cohesion through multi-faced programmes conducted in a military environment

# బాలుర విద్యాసౌదంలో ఎన్‌సీసీ విభాగం ప్రారంభోత్సవం



కళాశాల పరిసరాలు పరిశీలిస్తున్న కల్నల్ జీఎస్‌పీ రాజ్

గజ్వేల్, మార్చి 12 (ప్రభ న్యూస్) : గజ్వేల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర విద్యాసౌదంలో గురువారం ఎన్‌సీసీ విభాగాన్ని కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జీఎస్‌పీ రాజ్, సుబేదార్ మేజర్ రాజ్ తమన్ ప్రారంభించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని ఎన్‌సీసీ కలిగిన ఏకైక కళాశాలగా ప్రభుత్వ డిగ్రీ బాలుర కళాశాల గుర్తింపు పొందింది. ఈ యూనిట్ ద్వారా వంద మంది విద్యార్థులకు ఎన్‌సీసీ కేడెట్ అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా సంగారెడ్డి 33 ఎన్‌సీసీ బెటాలియన్ నుండి విచ్చేసిన ఎన్‌సీసీ బృందం కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానం, శిక్షణకు కావాల్సిన వసతులు పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. వారి ఆదేశాల మేరకు అబ్‌స్టాకల్స్ కోర్సు, ఫైరింగ్ రేంజ్ వసతులు కల్పించడానికి పై అధికారులకు దరఖాస్తు పంపిస్తామని ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కల్నల్ జీఎస్‌పీ రాజ్ మాట్లాడుతూ ఎన్‌సీసీ వల్ల విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం, సైనిక భావం, సమాజానికి కావాల్సిన బాధ్యతాయుత ప్రవర్తన అలవడుతాయని, అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్ వృద్ధి అవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ భవాని, అధ్యాపకులు కుమారస్వామి, అడిగి రాజు, బాలస్వామి, కస్తూరిబాయి, రజనీష్, రఫియాకానం, హరికృష్ణ, శ్రావణ్, నిరూప, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ గ్రూపు ప్రారంభం

**నవతెలంగాణ-గజ్వేల్**

గజ్వేల్ ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌సీసీ గ్రూపును ప్రారంభించినట్లు ఎన్‌సీసీ ఆఫీసర్ భవాని, సుబేదార్, మేనేజర్ రాజ్ తమన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రూపులో పని చేసే విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని అన్నారు. ఈ యూనిట్ ద్వారా 100 మంది విద్యార్థులకు ఎన్‌సీసీ కేడేట్ అవకాశం లభిస్తుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అంతకుముందు సంగారెడ్డి 33 ఎన్‌సీసీ బెటాలియన్ నుండి విచ్చేసిన ఎన్‌సీసీ బృందం కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానం, శిక్షణకి కావలసిన వసతులను పరిశీలించి సంతప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కల్నల్ జీఎస్‌పీ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు కుమారస్వామి, అడవి రాజు, బాలస్వామి, కస్తూరిబాయి, రజనీష్, రఫీయాకానం, హరికష్ణ, శ్రవణ్, నిరూప, మార్కండేయ, పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ ప్రారంభం

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విభాగాన్ని గురువారం కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జీఎస్‌పీ రాజు, సుబేదార్ మేజర్ రాజ్‌తమస్‌లు ప్రారంభించారు. సంగారెడ్డి 33 ఎన్‌సీసీ బెటాలియన్ నుంచి వచ్చిన ఎన్‌సీసీ బృందం కళాశాల ప్రాంగణం, క్రీడామైదానం, శిక్షణకు కావాల్సిన వసతులను పరిశీలించారు. కల్నల్ జీఎస్‌పీ రాజు ఆదేశాల మేరకు కళాశాలలో కావాల్సిన సౌకర్యాలు, ఫైర్ రేంజ్ వసతులను కల్పించేందుకు ఉన్నతాధికారులకు దరఖాస్తు పంపిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో7 ఎన్‌సీసీ ఆఫీసర్ భవాణి, అధ్యాపకులు కుమారస్వామి, అడవిరాజు, బాలస్వామి, కస్తూరిబాయి, రజనీష్, రఫియాకానం , హరికృష్ణ, శ్రవణ్, నిరూప, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.


GOVERNMENT DEGREE COLLEGE-GAJWEL
UNITY
DISCIPLINE
NCC
NATIONAL CADET CORPS
SANGAREDDY
REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA
2020/3/12 12:04


GOVERNMENT DEGREE COLLEGE-GAJWEL
NCC
UNITY
DISCIPLINE
REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA
2020/3/12 12:00


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA
2020/3/12 11:52


NCC
UNITY
DISCIPLINE
POCO
SHOT ON POCO M2 PRO


DAY CELEBRATIONS
UNITY
DISCIPLINE
NCC
POCO M3 | SHOOTED BY VISHNU
2021.11.27 13:14